RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -270 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 5 ఆగస్టు 2025

# మద్యం ఆదాయమే కాదు...
# ఆరోగ్యం ముఖ్యం

## గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు హరించారు.

### మద్యం పాలసీపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి,ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి** మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారుమిగతాది 2లో...





## మరోమారు భారత్‌పై
# ట్రంప్ అక్కసు

### మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక

వాషింగ్టన్,**ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు.ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు.


## జార్ఖండ్ మాజీ సిఎం
# శిబూ సోరెన్ కన్నుమూత

**ఢిల్లీలోని గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస**

**దీర్ఘకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సోరెన్**

**తండ్రి మరణాన్ని ధ్రువీకరించిన కుమారుడు, సీఎం హేమంత్ సోరెన్**

**జార్ఖండ్ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన గిరిజన నేత**



జార్ఖండ్ రాజకీయాల్లో ఓ శకం ముగిసింది. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపకుడు శిబు సోరెన్ (81) సోమవారం ఉదయం కన్నుమూశారు. దీర్ఘకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మిగతాది 2లో...



# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

**అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం**

**అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన**

హైదరాబాద్,**ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలనుమిగతాది 2లో...

## ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లో
# నో అడ్మిషన్ బోర్డు

**విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆనందం**




కర్నూలు,**ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**కర్నూలు జిల్లా ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టిన విషయం తెలిసి చాలా ఆనందించానని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1,725 మంది విద్యార్థులున్న ఆ స్కూల్‌లో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికిపైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు.
మిగతా2లో...

## ఆగస్టు 15 నుంచి
# 700 సేవలు ఆన్‌లైన్



**ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం**

**పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత: సీఎం చంద్రబాబు**

**రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం**

**ప్రతి ప్రభుత్వ శాఖకు పనితీరును కొలిచే ఇండికేటర్లు తప్పనిసరి**

**ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారానే జీఎస్డీపీ వృద్ధి సాధ్యం**

పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత)... అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.మిగతాది 2లో...

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

**హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన**

**నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్**

**అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక**




## కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్
# విజయవంతం

**పంటలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమికొట్టిన కుంకీలు**

**సరిహద్దు రైతులకు ఇది పెద్ద భరోసా అన్న పవన్ కల్యాణ్**

**తదుపరి ఆపరేషన్ పుంగనూరులో చేపట్టేందుకు ఏర్పాట్లు**



# బనకచర్ల ప్రాజెక్టు పై తెలంగాణ అభ్యంతరాలు చెప్పడం సరికాదు.!




**గోదావరి నీటి సద్వినియోగంలో ద్వంద ప్రమాణాలపై తెలంగాణ ఆలోచించాలి.**

**సముద్రంలో కలిసే నీటిని మాత్రమే బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మళ్లింపు.**

**ఏపీకి ఉన్న హక్కుతోనే బనకచర్ల ప్రాజెక్టు రూపకల్పన.**

**నీటి వనరుల వినియోగం ద్వారా రెండు రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకుందాం.**

**బనకచర్లతో రాయలసీమ సస్యశ్యామలమే చంద్రబాబు లక్ష్యం.**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

# బనకచర్ల ప్రాజెక్టు పై తెలంగాణ అభ్యంతరాలు చెప్పడం సరికాదు.!

## గోదావరి నీటి సద్వినియోగంలో  ద్వంద ప్రమాణాలపై తెలంగాణ ఆలోచించాలి. -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 4:**
తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సాగర్, గౌరవెల్లి, సంగమేశ్వర- బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులూ లేవని వీటిపై ఏపీ ఎప్పుడూ అభ్యంతరాలు పెట్టకున్నా ఏపీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణా అభ్యంతరాలు వ్యక్తం చేస్తు%శీ%డటం సబబు కాదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.గోదావరి నీటిని సద్వినియోగం చేసుకునే విషయంలో తెలంగాణాకి ఓ న్యాయం, ఏపీకి ఓ న్యాయమా అని, ద్వంద ప్రమాణాలు ఎంతవరకు సమంజసమన్నది తెలంగాణ ఆలోచించాలని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.
గోదావరి నుంచి ఏటా సగటున 3000 టీఎంసీల వరద నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. 2025 సీజన్ ఆరంభంలోనే ఇప్పటి వరకూ 813 టీఎంసీల నీరు దిగువన సముద్రంలో కలిసిపోయిందని వెల్లడించారు. ప్రపంచంలోనే 50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించే అవకాశం ఉన్న నదిగా గోదావరి విశిష్టమైన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు.

### ఏపీకి సర్వహక్కులు ఉన్నాయి.

గోదావరి నదికి దిగువ రాష్ట్రంగా సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకు ఏపీ సర్వహక్కులూ కలిగి ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టుతో సముద్రంలోకి వృధాగా కలిసే జలాలను మాత్రమే రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం  ప్రణాళికకు శ్రీకారం చుట్టిందన్నారు.సాగునీటి అవసరాలకు కూడా ఆ నీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.తెలంగాణా సరిహద్దు తర్వాత భద్రాచలం దిగువన ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉన్న శబరి, సీలేరు, తాలిపేరు నుంచి పెద్ద ఎత్తున నీటి ప్రవాహాలు ప్రధాన నదిలో కలుస్తున్నాయన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.ముఖ్యంగా రుతుపవనాల సీజన్ లో నవంబరు వరకూ 100 రోజుల పాటు డిస్టిబ్యూటరీస్ నుంచి గోదావరిలోకి వరద ప్రవాహాలు కొనసాగుతాయని అన్నారు. ఒడిశా నుంచి శబరీ నది కూనవరం వద్ద గోదావరిలో కలుస్తోందని,సీలేరు, పొట్టేరుల నుంచి శబరి ఉపనదికి వచ్చే ప్రవాహాలు భారీగానే ఉంటాయన్నారు.శబరి నుంచి ఏటా దాదాపు 270 టీఎంసీల నీటి ప్రవాహం



గోదావరిలో కలుస్తోందని తెలిపారు.సీలేరు నుంచి వచ్చే వరద నీటి ప్రవాహం కూడా భారీగానే ఉంటుందన్న విషయం తెలిసిందేనని పేర్కొన్నారు.

### అనవసరపు రాద్ధాంతం తగదు.

గోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్న తెలంగాణా పూర్తిగా ప్రాణహిత నుంచి వచ్చే నీటిని మళ్లించుకుంటోందని మంత్రి ఫరూక్ అన్నారు.కేంద్రం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కాళేశ్వరం, సీతారామ సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా 296 టీఎంసీలను తెలంగాణా తన అవసరాల కోసం తరలించుకుంటోందని మంత్రి విమర్శించారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేందుకే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని ఈ విషయంపై తెలంగాణ విమర్శలు సరికాదన్నారు. సముద్రంలో కలిసే నీటిని వరద కాలంలో మాత్రమే రోజుకు 2 టీఎంసీల చొప్పు 200 టీఎంసీల వరకూ నీటిని కరవుపీడిత ప్రాంతాలకు తరలిస్తే ఎగువ రాష్ట్రానికి వచ్చే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.నీటి వనరుల సద్వినియోగం చేసేందుకు, రాయలసీమ లాంటి కరవు ప్రాంతాల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు.లోవర్ రైపేరియన్ రైట్స్ అనేది నదీ జలాల చట్టంలో ఓ ముఖ్యమైన అంశమని దిగువ పరివాహక ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.

### సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకే బనకచర్ల రూపకల్పన.

సముద్రంలోకి కలిసే 3000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలను మాత్రమే పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వినియోగించుకోవాలని భావిస్తున్నామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.జీడబ్ల్యూడిటి అవార్డు లోని క్లాజ్ -4 ప్రకారం రాష్ట్రాలకు, గోదావరి నుండి ఇతర రివర్ బేసిన్లకు నీటిని తరలించే హక్కు ఉందని మంత్రి వెల్లడించారు. ఆ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం, సీతారామ లిఫ్ట్ ప్రాజెక్టులు చేపట్టిందని, కొన్ని అనుమతులు ఈ క్లాజు ప్రకారమే వారికి కేంద్ర జలసంఘం ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కూడా ఈ హక్కుతోనే బనకచర్ల ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సానుకూలమేనని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని,రెండు తెలుగు రాష్ట్రాల రైతులు, ప్రజలు గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యమని మంత్రి ఫరూక్ అన్నారు. నీటి వనరుల్ని వినియోగించుకుని రెండు రాష్ట్రాల ప్రయోజనాలనూ కాపాడుకుందామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం: పవన్ కల్యాణ్

**అమరావతి ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఏనుగుల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన 'ఆపరేషన్ కుంకీ' విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం మొగిలి ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగుల గుంపును.. శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు విజయవంతంగా అడవిలోకి తరిమికొట్టాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్ సఫలం కావడంతో సరిహద్దు ప్రాంతాల రైతులకు భరోసా లభించినట్లయిందని పేర్కొన్నారు. "గత 15 రోజులుగా మొగిలి ప్రాంతంలోని మామిడి తోటలపై అడవి ఏనుగుల గుంపు దాడులు చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు 'ఆపరేషన్ కుంకీ'కి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. ఇందులో భాగంగా కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కృష్ణ, జయంత్, వినాయక అనే మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించారు. ఈ కుంకీలు అడవి ఏనుగుల గుంపును ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి అటవీ ప్రాంతంలోకి వెళ్లేలా దారి మళ్లించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 'కృష్ణ' అనే కుంకీ చాలా చురుగ్గా వ్యవహరించి ఆపరేషన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు.మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారికి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే గారికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# మద్యం ఆదాయమే కాదు...ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యం

(మొదటి పేజి తరువాయి)
. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు- సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో...అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ- డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)
అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని  రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు.
ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు

(మొదటి పేజి తరువాయి)
ఈ మేరకు మంత్రి లోకేశ్ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్స్ అయిపోయాయని తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నా.. తమ పిల్లాడు ఒక్కడిని చేర్చుకోండి సార్ అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామంటు-న్న హెడ్‌మాస్టర్ ఫయాజుద్దీన్, టీ-చర్లు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి స్కూల్‌లో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను తీర్చిదిద్దే రథసారథులు'అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్ ,**ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి** కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం  గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో)  ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.
మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది.  పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న  జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 -ప వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -ప వర్షం కురిసింది. ఆ తర్వాత  శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ-మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా  బంజారాహిల్స్ 4.6,  యూసఫ్ గూడా 3.9  , ఖైరతాబాద్ 3.6  , మైత్రివనం 3.4,  కూకట్ పల్లి3, మెహిదీపట్నం  3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో  2 -ప వర్షం కురిసినట్లు- వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక  భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ- ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి.

# జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరెన్ కన్నుమూత

(మొదటి పేజి తరువాయి)
నెల రోజుల క్రితం స్ట్రోక్‌కు గురైనప్పటి నుంచి ఆయన లైఫ్ సపోర్ట్‌పైనే ఉన్నారు. తన తండ్రి మరణవార్తను ఆయన కుమారుడు, ప్రస్తుత జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ సోషల్ మీడియా ద్వారా ధ్రువీకరించారు. "గౌరవనీయులైన దిశోమ్ గురు మనందరినీ విడిచి వెళ్లిపోయారు. ఈ రోజు నేను ఒంటరినైపోయాను..." అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.ప్రజలు "గురూజీ" అని, "దిశోమ్ గురు" అని ప్రేమగా పిలుచుకునే శిబు సోరెన్, జార్ఖండ్ రాష్ట్ర రాజకీయాలపై చెరగని ముద్ర వేశారు. ఆయన మూడుసార్లు సీఎంగా, ఎనిమిదిసార్లు లోక్‌సభ సభ్యుడిగా, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగానూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గిరిజన హక్కుల కోసం, ఝార?ండ్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన పోరాటం చారిత్రాత్మకమైనది. ఈ కారణంగానే ఆయనను "ఆధునిక ఝార?ండ్ పితామహుడు"గా గౌరవిస్తారు.1944లో నేటి ఝార?ండ్‌లోని నేమ్రా గ్రామంలో శిబు సోరెన్ జన్మించారు. ఆయన తండ్రి, ఓ పాఠశాల ఉపాధ్యాయుడు. వడ్డీ వ్యాపారుల చేతిలో హత్యకు గురయ్యారు. ఈ ఘటన ఆయన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల 10వ తరగతితోనే చదువు ఆపేసిన సోరెన్, 18 ఏళ్ల వయసులోనే గిరిజన యువతను సమీకరించేందుకు "సంథాల్ నవయువక్ సంఘ్"ను స్థాపించారు. ఇదే ఆ తర్వాత ఝార?ండ్ ముక్తి మోర్చా ఆవిర్భావానికి పునాది వేసింది. ఆయన అంత్యక్రియలకు సంబంధించిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్

(మొదటి పేజి తరువాయి)
సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), కీలక పనితీరు సూచికలపై (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా పలువురు ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.
ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి" అని పేర్కొన్నారు.

**ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్**
రానున్న ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు**
ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. "రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?**
"కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

# అన్నదాతలకు ఎరువులను అందించి ఆదుకోవాలి.

**జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన వైఎస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్మన్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 04:** రైతన్నలకు పంటల సాగుకు సరిపడా ఎరువులను అందించాలని, అన్నదాతల కంటకన్నీరు చూడరాదని, రైతులకు పార్టీలకు అతీతంగా చూడాలని, ప్రతి ఒక్కరైతుకు యూరియాను అందజేయాలని కోరుతూ సోమవారం నంద్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, మాజీ మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, గోస్పాడు మాజీ సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు జాయింట్ కలెక్టర్ కు వినతి అందజేశారు. సందర్భంగా వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు, ఎమెల్సీ మాటాడుతూ…రైతులకు ఎరువులను పంట సాగుకు సరిపడేంత అందించాలని, గ్రామాల్లో రైతులను విభజించి పార్టీలను ఆపాదించి కేవలం టీడీపీకి చెందిన రైతులుగా భావించిన వారికి మాత్రమే ఎరువులను అందజేస్తూ మిగతా రైతులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఎరువుల పంపిణీ కూడా పార్టీ కార్యక్రమంగా చేస్తూ సంబంధించని వారిచే ఎరువులను పంపిణీ చేస్తున్నారని, వాటికి తగిన సాక్షాధారాలతో జాయింట్ కలెక్టర్ కు తెలియజేసి రైతన్నలకు ఎరువులు అందించి ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఆర్ బీకేల ద్వార సకాలంలో సంవృద్ధిగా ఎరువులను అందించామని నేడు సరిపడేంత ఎరువుల నిల్వలు ఉన్నాయని చెబుతున్న అధికారులు రైతులకు ఎందుకు అందించడం లేదో చెప్పాలన్నారు. ఎరువుల కొరతను సృష్టిస్తున్నారని, రైతులకు ఎరువులు అందకపోతే పంట నష్టం సంభవిస్తుందని రైతన్నలను కష్టాల్లో నెట్టే పరిస్థితి లేకుండా తక్షణమే అధికారులు స్పందించి ప్రతి రైతును ఆదుకోవాలని కోరారు. రైతులను రైతుల మాదిరే చూడాలని వారికి పార్టీలను ఆపాదించవద్దని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల/ఆత్మకూరు, ఆగస్టు, 04:** ప్రకృతి సేద్యం ద్వారా పండించే పంటల తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో ఘన జీవామృతం ద్వారా ఉత్పత్తి చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ….ఎటువంటి రసాయనాలను, పురుగుమందులు ఉపయోగించకుండా భూమిని, నీటిని సంరక్షిస్తూ, పర్యావరణానికి హాని చేయని ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట ఉత్పత్తులను పండించడం ద్వారా ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. వీటి పెంపకం ద్వారా ఎరువులు, పురుగుమందులపై పెట్టే ఖర్చు తగ్గుతుందన్నారు. అంతేకాకుండా నేల ఆరోగ్యం మెరుగుపడి, అధిక దిగుబడి వస్తుందన్నారు. వీటి పెంపకానికి నీటి వినియోగం తక్కువగా ఉపయోగించడం ద్వారా నీటి వనరులు సంరక్షించబడతాయన్నారు. ఈ రసాయనాలు లేని పంటలు, మెరుగైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందన్నారు.అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాను ప్లాస్టిక్ రహితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. అందుకు కూరగాయలు విక్రయించే విక్రయ దారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు సమయం ఇచ్చిందన్నారు. గడువు ముగిసిన తర్వాత కూడా ప్లాస్టిక్ ను వినియోగిస్తే జరిమానా విధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేసిన కూరగాయలు, ఘన జీవామృతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా రూ.200/- చెల్లించి కొనుగోలు చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక తదితరులు ఉన్నారు.

# నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారులకు పరిపూర్ణ ఆరోగ్యం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల/ఆత్మకూరు, ఆగస్టు, 04:** నులిపురుగుల నివారణ కోసం చిన్నారులకు ఇచ్చే ఒక్క అల్బెండజోల్ మాత్ర వారికి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తోడ్పడుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్య, అనుబంధ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు డివిజన్ కేంద్రంలోని నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 12వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించడం జరుగతుందన్నారు. ఇందులో భాగంగా ఈ మాత్రలను అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు (ప్రభుత్వ మరియు ప్రైవేటు), జూనియర్ కళాశాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న చిన్నారులు, విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు (అల్బెండజోల్) అందజేయాలన్నారు. 1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నులి పురుగుల వల్ల ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తహీనత తదితర అనారోగ్య రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తిని మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ముఖ్యంగా ఈ నులిపురుగులు అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ఒకవేళ ఆగస్టు 12వ తేది పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల ఆగస్టు 20వ తేదిన మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. మండల కేంద్రాలకు పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రలను ఎంపిడిఓల ఆధ్వర్యంలో అన్ని పాఠశాలకు, పిహెచ్సి కేంద్రాలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక, మండల స్థాయి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు కు ఆత్మీయ సన్మానం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 04:** బోయిలకుంట్ల మెట్ట వద్ద అలహాదాకరమైన మామిడి తోట వనము నందు స్నేహితునికి పదవి వచ్చినందుకు ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ ఆత్మీయ సన్మానం తన డిగ్రీ క్లాస్మేట్స్ అందరూ కలిసి శాలువాలతో పూలమాలలతో బొక్కేలతో ఘనంగా గుంటుపల్లి హరిబాబు మార్కెట్ యార్డ్ చైర్మన్ ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. సన్మానం చేయడం అనేది ఒక మంచి సంప్రదాయం ఇది స్నేహితుడి విజయానికి అభినందనలు తెలుపుతూ వారిని ప్రోత్సహించే ఇది ఒక మార్గం. స్నేహితులందరూ ఈ కార్యక్రమంలో కలిసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్నేహితులతో పాటు అతిధులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఇతర ఆత్మీయ స్నేహితులు మరియు సన్నిహిత స్నేహితులు పాల్గొన్నారు. మంచి ఆహారము అవసరమైన ఏర్పాటు చేశారు , కార్యక్రమం ప్రారంభంలో స్నేహితుడి విజయాల గురించి ఆయన సాధించిన విజయాల గురించి తన క్లాస్మేట్స్ మిత్రులు మాట్లాడినారు. గుంటుపల్లి















హరిబాబు తన స్నేహితులకు తన ప్రసంగంలో అందరికీ ధన్యవాదాలు చెప్పారు. కార్యక్రమం మరింత ఆనందదాయకంగా జరిగింది స్నేహితులు అందరూ కలిసి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అందరూ సంతోషంగా పాల్గొన్నారు కలిసి సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో విజయవంతం చేయుటకు టీచర్ ప్రసాదు, టీచర్ ఎస్ ఎండి షరీఫ్, దస్తగిరి రెడ్డి, శ్రద్ధ తీసుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నుంచి స్టేట్ ఆఫీసర్ సంజీవ రాయుడు, న్యాయవాది పి.డి బాబు, న్యాయవాది డా.జి.బాలస్వామి, శివారెడ్డి,రాముడు, రామిరెడ్డి, రమణారెడ్డి, టీచర్ వై రంగస్వామి, తిమ్మాపురం భాస్కర్ ,బాలకృష్ణ, పాండు, మిట్నాల ఆనందు, ఈశ్వర్ రెడ్డి, ఎం.మాభాష, సుమంత్, నరేంద్ర, నిజాముద్దీన్, కొండన్న, నంద్యాల శ్రీను, వెంకటేశ్వర్లు, కౌవులూరు శీను, తదితరులు అందరు కలిసి చైర్మన్ గుంటుపల్లి హరిబాబును ఘనంగా సన్మానించడం జరిగింది.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే..
# వాటిని అమలు చేయించే బాధ్యత వైసీపీది.

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 04:** నంద్యాల మండలం లోని కానాల గ్రామంలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ వైఎస్ఆర్సిపి విస్తృత స్థాయి సమావేశం వైసిపి నాయకుడు జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా గ్రామంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా కు కానాల గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చంత వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి ,సర్పంచ్ బావమ్మ, ఎంపీటీసీ రంగారావు, వైస్ సర్పంచ్ తిరుపాల్ రెడ్డి, వైసిపి నాయకుడు రత్నబాబు చౌదరి మరియు గ్రామ వార్డు నెంబర్లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ.. బాబూ ష్యూరిటీ మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామని కార్యకర్తలు, నాయకులు వీటిని ఫొటోలు తీసుకుని సోషల్ మీడియాలో విశేషంగా



ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ప్రజలందరికీ బాబు ష్యూరిటీ.. సూపర్ సిక్స్ అంటూ సంతకాలు పెట్టి.. వాటిపై చంద్రబాబు, పవన్కల్యాణ్ ఫొటోలు ముద్రించి పంపిణీ చేశారని, వాటిని ఇప్పుడు మేము బయటకు తీసి ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోసం చేశారని విమర్శించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 30వేల మంది మహిళలు మాయం అయ్యారని పేర్కొన్నారని అయితే వారు ఎక్కడికి పోయారో, వారి ఆచూకి తెలిస్తే చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గంజాయి ఉందని నాడు ఆరోపించారని ఎక్కడా దొరకలేదని అయితే నేడు గంజాయి ఎక్కడ ఉందో చెప్పాలన్నారు. సీజ్ ద షిప్ అంటూ హుకుం జారీ చేసి హడావిడిచేసి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నాని చెబుతున్న పవన్ కళ్యాణ్ కు కేంద్ర బీజేపీ వారి ఆదేశాలతో పట్టుకున్న రేషన్ బియ్యం ఊసులేదని, వాటిని కనుమరుగు చేశారని అన్నారు. అపద్దపు ఆరోపణలు, చేస్తూ అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించేందుకు చేస్తున్న డిప్యూటీ సీఎం వ్యవహారాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

కూటమి ప్రభుత్వ నిర్ణయాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు నష్టం వాటిల్లిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇస్తామన్న హామీలు నెరవేర్చకపోవడంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు.

# యూరియా కోసం కానాల గ్రామ రైతుల రాస్తారోకో..!

**మండల వ్యవసాయ అధికారి, తాలూకా ఎస్ఐ లు సిపిఎం, రైతు సంఘం నాయకులు, రైతులతో చర్చలు.**

**వెంటనే యూరియా సరఫరాతో ఆందోళన విరమణ.**

**యూరియా పంపిణీలో లోపాలు జరగకుండా చూసుకుంటామన్న ఎమ్మార్వో వరప్రసాద్.**










**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 04:** నంద్యాల మండలం కానాల గ్రామంలో గత 13 రోజుల క్రితం నుండి రైతు సేవ కేంద్రాల్లో మరియు సొసైటీలో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయకుండా, కేవలం కొంతమంది పలుకుబడి కలిగిన వారికి, పేర్లు నమోదు చేసుకోకపోయినా వెనువెంటనే యూరియా ఇవ్వటం, నిజమైన రైతులకు ఇవ్వకుండా అధికారులు తప్పించుకోవడం, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పెట్టుకోవడం వంటి చర్యలు, మరియు కంపెనీలో జరుగుతున్న వివిధ రకాల లోపాలను వెంటనే అరికట్టి రైతులందరికీ సరిపడా యూరియాను సరఫరా చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ,రైతు సంఘం ఆధ్వర్యంలో కానాల వద్ద నంద్యాల నుండి కోవెలకుంట్ల వెళ్ళు రోడ్డుపై సుమారు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాల వెంకట్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, స్థానిక సిపిఎం నాయకులు యూసఫ్, హుస్సేన్ వలి, సుబ్బరాయుడు ల తోపాటు కానాల రైతాలో పాల్గొన్నారు. వ్యవసాయ అధికారులు వెంటనే రైతుల వద్దకు రావాలి, రైతులందరికీ యూరియా పంచాలి, యూరియా పంపిణీలో జరుగుతున్న లోపాలను అరికట్టాలి, అంటూ రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సిపిఎం నాయకులు ప్రజలకు వివరించారు. కానాల గ్రామంలో యూరియాపంపిణీలో రాజకీయ నాయకుల జోక్యం వల్ల అధికారులు వారి ఇస్తాను సారంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రభుత్వం సరిపడా యూరియా సరఫరా చేయకపోవడంతో పది నుంచి పది రోజుల వరకు పేర్లు రాయించుకుని ఎదురు చూసే పరిస్థితి ఏర్పడింది అన్నారు. జిల్లా లో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా యంత్రాంగం ఉప్పగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఆచరణలో గ్రామాల్లో రైతులకు అందడం లేదు. ప్రభుత్వ కేంద్రంలో దొరకకపోవడంతో ప్రైవేటు వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్న రైతులకు అదనంగా, అవసరం లేనటువంటి కాంప్లెక్స్ ఎరువులు, జింకు, ప్యాకెట్లు అంటగడుగుతూ వ్యాపారస్తులు రైతుల్ని దోచుకుంటున్నారు. మధ్య దళారుల దోపిడీ నుండి రైతాంగాన్ని కాపాడడం కోసం ప్రభుత్వం వెంటనే రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన యూరియాను వెంటనే సరఫరా చేయాలి అని ప్రభుత్వాన్ని వారు కోరారు.

## వెను వెంటనే స్పందించి రైతులకు వద్దకు వచ్చిన అధికారులు.

నంద్యాల మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ గారు మరియు వారి సిబ్బంది, నంద్యాల తాలూకా ఎస్ఐ నజీర్ సాగారు రైతుల వద్దకు వచ్చేసి రైతుల ఆందోళన పై రైతులతో సిపిఎం నాయకులతో చర్చించారు. వెంటనే రైతు భరోసా కేంద్రం అధికారి సురేష్ మరియు సొసైటీ అధికారి గౌడ్ గార్లను పిలిపించి యూరియా పంపిణీలో జరుగుతున్న లోపాలను వేణు వెంటనే అరికట్టాలని మూడు లారీల యూరియాను వెంటనే సొసైటీ వద్దకు తీసుకువస్తామని, ప్రతి రైతుకు ఒక్కొక్కరికి మూడు బస్తాలు చొప్పున నేడు వెనువెంటనే పంపిణీ మొదలు పెడతామని, అదనపు యూరియా కోసం వెంటనే ప్రభుత్వానికి ఇంగ్లాండ్ పెడతామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దస్తగిరి, జాకీర్ హుస్సేన్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ, సర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి.

**నీడ్ బేస్డ్, డిస్క్రిపెన్సి సర్వే వేగవంతంగా పూర్తి చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల/ఆత్మకూరు, ఆగస్టు, 04:**
ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎక్కువ శాతం రెవెన్యూ, సర్వే అర్జీలే వస్తాయని వాటిని పగడ్బందీగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా ప్రజల అర్జీలను జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చే అర్జీలను తప్పనిసరిగా నాణ్యతతో పరిష్కరిస్తారన్న నమ్మకం అర్జీదారులకు కల్పించేలా వాటి పరిష్కరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కేస్ బై కేస్ అర్జీలను నివృత్తి చేసేలా దృష్టి సారించాలన్నారు. రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులకు సంబంధించి ఎక్కువ శాతం బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల (రూరల్), రుద్రవరం, బనగానపల్లి, కొత్తపల్లి, జూపాడు బంగ్లా మండలాల్లో ఎక్కువ శాతం ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీడ్ బేస్డ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని అందులో చాగలమర్రి, ఆత్మకూరు, ప్యాపిలి, గడివేముల, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, డోన్ మండలాల్లో తక్కువ శాతం పురోగతి సాధించారని అందుకు ఎంపిడిఓలు, మున్సిపల్



కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించి మంగళవారం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా డిస్క్రిపెన్సి సర్వే ని కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.జిల్లాలో పెండింగ్ ఉన్న మార్గదర్శి కుటుంబాలను కూడా త్వరితగతిన నమోదు చేసేలా చూడాలన్నారు. అదే విధంగా వాట్సాప్ గవర్నర్స్, మనమిత్ర పై ప్రజలకు అవగాహన కల్పించేలా గ్రామ, మండల, నియోజకవర్గాల్లో అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించేలా చూడాలన్నారు. అనంతరం ప్రజల నుంచి కలెక్టర్, ఆర్డిఓ దరఖాస్తులను స్వీకరించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు. 1) ఆత్మకూరు మండల, పాములపాడు గ్రామానికి చెందిన బి.బాల స్వామి తనకున్న రెండు ఎకరాల ఎనబై సెంట్ల భూమిని శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ కోసమని ప్రభుత్వ భూమిగా ఆన్లైన్ లో నమోదు చేశారని తెలిపారు. సదరు భూమి



పరిశీలించి పట్టా భూమిగా మార్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 2) బండి ఆత్మకూరు మండలం బోధనం గ్రామానికి చెందిన జి.పెద్దన్న తనకున్న భూమి ఆర్ఓఆర్ క్రింద నోటీసులు ఇవ్వడం జరిగిందని, స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండనే తన పేరును ఆన్లైన్ నుండి తొలగించారని కలెక్టర్ కు దరఖాస్తు అందజేశారు. 3) కొత్తపల్లి మండలం, పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన 39 ఎస్సీ కుటుంబాలు వారికి చెందిన భూములు వివిధ కారణాల వల్ల ఆన్లైన్ లో డిస్ప్యూట్ అని నమోదు చేయడం జరిగిందని, ఈ కారణం వల్ల ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక లబ్ది అందడం లేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి.

**జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 04:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను బాధ్యతాయుతంగా.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు.



నంద్యాల కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాలులో... సోమవారం జేసీ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారునికి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. అనంతరం డిఆర్ఓ రాము నాయక్ తో కలిసి జేసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం రేషన్ కార్డులు ఇంటి పట్టాల మంజూరు పెన్షన్ మంజూరు తదితర సమస్యలపై దాదాపు 289 విన్నతులను సమర్పించారు. వీటన్నిటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జెసి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 04:**
గోవా గవర్నర్ పూసపాటి అశోక గణపతిరాజును సోమవారం ఢిల్లీ లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిచారు. టీడీపీ సీనియర్ నేతగా, కేంద్ర మాజీ మంత్రిగా, రాష్ట్ర మాజీ మంత్రిగా పనిచేసి సుధీర్గ అనుభవం ఉన్న అశోక్ గణపతిరాజును రాష్ట్రపతి గోవా గవర్నర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందని, గోవా నూతన గవర్నర్ గా బాధ్యత చేపట్టిన పి. అశోక గజపతిరాజును కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.



# దళితులకు కేటాయించిన అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించాలి.

**కలెక్టర్ రంజిత్ భాష కు వినతి పత్రం సమర్పించిన**

**ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ.**

**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 04:**
కర్నూలు జిల్లాలోని భూమి లేని నిరుపేదలకు షెడ్యూల్ కులాల వారికి ప్రభుత్వాలు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూములు కేటాయించి డి పట్టాలు పట్టాదారు పాసు బుక్కులు మంజూరు చేసి ఉన్నారు దళితులకు కేటాయించిన భూములుకు రెవెన్యూ అధికారులు రక్షణ కల్పించాల్సిన అధికారులు బాధిత డి పట్టాదారులకు తెలియకుండా నోటీసు ఇవ్వకుండా ఉన్నత కులాల వారికి రాజకీయ పలుకుబడి ఉన్నవారికి రెవెన్యూ వెబ్ లాండ్ నందు అక్రమంగా అడంగల్ వన్ బి నమోదు చేసి బాధితులకు మోసం చేస్తూ నేరపూరితమైన కుట్రకు పాల్పడుతున్నారు క్రిష్ణగిరి మండలం అమకతాడు పంచాయతీ మజారా గ్రామం మాదాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 759/%ూ%1 విస్తీర్ణం 43 ఎకరముల 23 సెంట్లు భూమి మాదిగ కులానికి చెందిన వారికి 14 కుటుంబాలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా చట్టం చేసి భూమి కేటాయించారు. ఈ భూమి బాధితులకు సర్వే చేసి



హద్దులు చూపించకుండా రాజకీయ పలుకుబడి ఉన్న ఉన్నత కులాల వారికి రెవెన్యూ అధికారులు ఉద్దేశపూర్వకంగా ఆన్లైన్ నందు అక్రమంగా అడంగల్ వన్ బి నమోదు చేసి బాధిత కుటుంబాలకు మోసం చేశారు. ఈ విషయంపై 9 నెలలుగా కర్నూలు జిల్లా కలెక్టర్ కి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధిత కుటుంబాలకు న్యాయం చేయండి అక్రమంగా నమోదు చేసిన అడంగల్ వన్ బి రద్దు చేయండి అని అర్జీ ఇవ్వడమైనది స్పందించిన కలెక్టర్ పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ కి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దళితులకు కేటాయించిన అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించి అక్రమంగా నమోదు చేసిన అడంగల్ 1బి రద్దు చేయాలని తెలిపారు ఆర్డిఓ భరత్ నాయక్ అక్రమంగా నమోదు చేసిన అడంగల్ వన్ బి క్యాన్సిలేషన్ కు రిపోర్టు పంపామని తెలిపారు.
జిల్లాలోని రెవెన్యూ అధికారులు దళితులకు కేటాయించిన అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించి బాధిత డి పట్టా కుటుంబాలకు అండగా ఉండాలి.ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ సోమవారం పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడమైనది.
ఈ కార్యక్రమంలో
ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గిడ్డయ్య మాదిగ. వెల్దుర్తి మండలం అధ్యక్షుడు మద్దిలేటి మాదిగ వెల్దుర్తి మండలం కార్యదర్శి రమణ మాదిగ లక్ష్మన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం

**ఆగస్ట్ 15నుంచి అమలుకు చర్యలు: మంత్రి**

అమరావతి,**ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**
సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటువంటి లోటుపాట్లు-, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. వారి ఆదేశాల మేరకు ఇటు-వంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణా రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 6 వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లభించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగరిదన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ-ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తద్వారా ఏడాదికి దాదాపు రూ.1,950 కోట్ల వ్యయం అవుతుందన్నారు. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, వచ్చే రెండెళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సులో కొనుగోలు చేయడం జరుగుతుం దన్నారు. డిమాండుకు తగ్గట్టు-గా డ్రైవర్లు, మెకానిక్ ల నియామకాలను కూడా చేపడతామన్నారు.




-------

# బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఫయాజ్.

**అభినందించి సత్కరించిన నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్.**

**క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన క్రీడలలో విజయానికి దోహదపడతాయి: డాక్టర్ రవి కృష్ణ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఆగస్టు 04:**
నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్ ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం నంద్యాల మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ నిర్వహణలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫయాజ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఏర్పడిన తర్వాత జిల్లాలో బాక్సింగ్ అభివృద్ధికి కృషి




బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన ఫయాజ్ ను సత్కరిస్తున్న నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు.

చేసిన ఫయాజ్ బాక్సింగ్ రాష్ట్ర సంఘం కార్యవర్గానికి ఎన్నిక కావడం అభినందించదగ్గ విషయం అన్నారు. నంద్యాలలో బాక్సింగ్ అభివృద్ధికి శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి సహకరిస్తామన్నారు. క్రీడాకారులు మంచి కోచ్ శిక్షణలో క్రమశిక్షణతో, అంకితభావంతో నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించవచ్చున్నారు. లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు నంద్యాలలో నిర్వహిస్తామన్నారు.
ఫయాజ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక కావడానికి సహకరించిన ద్రోణాచార్య అవార్డు గ్రహీత, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లకు ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల జిల్లా నుండి రాష్ట్ర జాతీయ బాక్సింగ్ క్రీడాకారులను తయారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, నంద్యాల బాక్సింగ్ ఇంచార్జ్ సర్దార్, బనగానపల్లె బాక్సింగ్ కోచ్ లు చంద్ర మహబూబ్ బాషా, ఆత్మకూరు ఇంచార్జ్ ఉపేంద్ర, అసోసియేషన్ సభ్యులు మద్దిలేటి, ప్రసాద్ ,జస్వంత్, షా నవాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

**మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు**

హైదరాబాద్,**ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**
సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి. పలువురు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్‌లు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా.విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు- ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.

------

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి.

**కొత్త అక్రిడిటేషన్ ల ప్రక్రియను కొనసాగించాలి.**

**వర్కింగ్ వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లాస్థలాలు మంజూరు చేయాలి.**

**మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.**

**జాయింట్ కలెక్టర్ ను కలిసినఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 04:**
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నంద్యాల జిల్లా కన్వీనర్ జి. మద్దయ్య యాదవ్ ,రాష్ట్ర కౌన్సిల్



సభ్యులు మౌలాలి, నంద్యాల డివిజన్ అధ్యక్షులు మాదాల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకొని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలని, అక్రిడేషన్లు తక్షణమే ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఇక్బాల్ హుస్సేన్, సుబ్బరాయుడు ,నరసింహారెడ్డి, బేతంచర్ల సుబ్బరాయుడు, రాకేష్, కిషోర్, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# నల్లమలలో వేట..

## వణ్య ప్రాణుల కోసం వలలు. -ప్రశ్నార్ధకంగా మారిన వన్యప్రాణుల రక్షణ.





**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 04:**
అడవిలో జీవించే వన్య ప్రాణులకు రక్షణ కరువైంది. ప్రతినిత్యం వన్యప్రాణుల రక్షణ పేరుతో టోల్గేట్ల రూపంలో లక్షల రూపాయలు గడిస్తున్న అటవీ శాఖ అధికారులు నల్లమల అటవీ రక్షణను గాలికి వదిలేశారు. నంద్యాల డివిజన్ పరిధిలోని శిరివెళ్ల మహానంది తదితర ప్రాంతాల్లోని నల్లమల అడవి ప్రాంతంలో గల పలు బీట్లలో వన్యప్రాణుల వేటగాళ్లు హల్చల్ సృష్టిస్తున్నారు. ఒక బీటుకు ముగ్గురు నలుగురు అధికారులు ఉన్న వన్య ప్రాణుల రక్షణ మాత్రం కరువైందని అనడంలో అతిశయోక్తి లేదు. ప్రతినిత్యం వన్యప్రాణులను వేటాడుతూ వేటగాళ్లు మాంసలను గ్రామాల్లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే వన్య ప్రాణుల వేటలో అడవి శాఖ అధికారుల హస్తం ఉన్నట్టు ప్రజలు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. అంత లేనిది యదేచ్ఛగా అడవి ప్రాంతంలో ఉచ్చులను వేస్తూ వన్య ప్రాణులను వేటాడుతుంటే, అటవీ అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిలువుటద్దంగా మారింది అనడంలో ఈ వలలే ప్రధాన కారణం. ప్రత్యేకించి కృష్ణనంది నుంచి వెళ్లే ప్రేమ బిట్ లో అత్యధికంగా వన్య ప్రాణుల వేట కొనసాగుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇందుకు నిదర్శనం ప్రేమ బిట్ కు అందుబాటులో ఉన్న పలు గ్రామాల్లో వన్యప్రాణుల మాంసాలు విక్రయిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. రహదారులు వేసిన ప్రభుత్వం సైతం టోల్గేట్ల రూపంలో నామమాత్రంగా వసూలు చేస్తుంటే అడవుల సంరక్షణ వన్య ప్రాణుల సంరక్షణ అంటూ అటవీ అధికారులు చిన్న అడవి ఉంటే టోల్ గేట్లు పెట్టి లక్షలు గడిస్తున్నారు. మరి వన్య ప్రాణుల రక్షణకు వాటి నిధులు ఏమాత్రం ఎక్కడ వాడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ఈ నిధులను అడివి సంరక్షణకు వాడుతున్నారా లేక అధికారుల జేబులోకి వెళ్తున్నాయా అని కూడా ఎక్కడ పొక్కడం లేదు. ఏ నిధికి చేస్తున్నారో కూడా తెలియడం లేదు. ఎన్నడూ లేనిది ఇటీవల కాలంలో మొదలుపెట్టి ప్రతినిత్యం లక్షలు వసూలు చేస్తున్నారు. మరి అడవులలో జీవించే వన్యప్రాణుల రక్షణకు తీసుకోవలసిన చర్యలను గాలికి వదిలేశారు. గతంలో సాసర్ ఫీట్లని, ఇంకుడు గుంతలని, రకాల నీటి కుంటలను ఏర్పాటు చేస్తూ వన్య ప్రాణులు నీటిని తాగేందుకు అడవి మధ్యలోనే ఏర్పాటు చేసేవారు. ఇన్ని లక్షలు గడుస్తున్న ఎక్కడ కూడా ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలు లేవు. మరి ఈ నిధులను ఏం చేస్తున్నట్లు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా వన్యప్రాణాల సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కామ్రేడ్ షడ్రక్ ప్రజల మనిషి.. : సిపిఎం




**ఆంధ్రప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 04:** ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా జిల్లావ్యాప్తంగా సిపిఎం పార్టీ బలోపేతానికి కృషిచేసి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహనీయుడు షడ్రక్ గారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ టి. షడ్రక్ 5వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ , పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు,మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, పట్టణ నాయకులు జైలాన్, గోపాల్, ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావు వెంకట్రావు గోపాల్ మహారాజ్ దస్తగిరి షఫీ లతోపాటు మరికొంతమంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ జిల్లా నాయకులు పుల్లా నరసింహులు మండల కార్యదర్శి బాల వెంకట్లు మాట్లాడుతూ పేపర్ మిల్లులో కార్మికుడిగా పనిచేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న పేపర్ మిల్లు యాజమాన్యంపై తిరుగుబాటు ఎగురవేసి కార్మికులందరినీ ఐక్యం చేయడంలో షడ్రక్ కృషి ఎనలేనిదని, కార్మికుల ఐక్యతను తట్టుకోలేని పేపర్ మిల్లు యాజమాన్యం పేపర్ మిల్లులో నుంచి తొలగిస్తే సిపిఎం పార్టీ హెూల్ టైమర్ గా పనిచేస్తూ జిల్లాలో కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించారని, దళితులు, వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, వివక్షకు వ్యతిరేకంగా దళితుల పక్షాన నిలబడి పోరాటం చేసిన గొప్ప నాయకుడని, సిపిఎం పార్టీ అంటే ఒక కుటుంబం.కార్యకర్తలు అందరూ నా కుటుంబ సభ్యులు అని భావించి కార్యకర్తలను అక్కున చేర్చుకుని, కార్యకర్తల సమస్యలపై సమయంతో సంబంధం లేకుండా పనిచేసే మంచి నాయకుడని అన్నారు. సిపిఎం పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో అన్ని మండలాలలో విస్తరించి ప్రజల సమస్యలను పరిష్కారం కోసం, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసేవాడని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా ప్రజలను ఐక్యం చేయడం కోసం పాదయాత్ర నిర్వహించి ప్రజల మన్ననలు పొందిన పోరాట యోధుడని, పార్టీ కార్యకర్తకు ఏలాంటి అవసరం వచ్చినా, ఇబ్బందులు కలిగిన వెన్నంటి ఉండి ధైర్యం చెప్పేవాడని వాటిని పరిష్కారం చేయడం కోసం అహర్నిశలు కృషి చేసేవాడని,ప్రజల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసే అధికారులకు చెమటలు పట్టించేవాడని, కరోనా కాలంలో అనేక మందికి సేవ చేస్తూ కరోనా మహమ్మారి సోకి కోలుకోలేక మృతి చెందాడని అన్నారు.షడ్రక్ కోరుకున్న సమ సమాజ నిర్మాణం కోసం ప్రజలందరికీ కూడు గూడు విద్య వైద్యం అందరికీ సమానంగా అందేలాగున ప్రతి కార్యకర్త పోరాటాలు చేసినప్పుడే షడ్రక్ గారికి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని ఆయన ఆశయ సాధనకి ప్రతి ఒక్కరు పూనుకోవాలని అన్నారూ.

## రైలు ఆగేందుకు కృషి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ప్రత్యేక కృతజ్ఞతలు.

**కోయిలకుంట్ల స్టేషన్ లో వసతులు కల్పించాలన్న రైల్వే ప్రయాణికులు.**

**రైల్వే ప్రయాణికుల సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తీసుకెళ్లుతా.**

**దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ మెంబర్ ఎ. వెంకటరంగయ్య.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 04:**
రాయలసీమలో ప్రత్యేక స్థానం, చారిత్రాత్మక, విశిష్టత గల ప్రదేశంగా ఉంటున్న కోవెలకుంట్లలో రైలు బండి ఆగేందుకు కృషి చేసిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేట్ మెంబర్ ఎ. వెంకట రంగయ్య అన్నారు. కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ ను వెంకటరంగయ్య సందర్శించి, కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ పంకజ్ కుమార్ తో సమావేశమయ్యి గుంటూరు – తిరుపతి ఎక్స్ ప్రెస్ రైలు ఆగడంతో రైలుకు స్వాగతం పలికి ఇందుకు కృషి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి రైలు ప్రయాణికుల పక్షాన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ పరిశీలించి, స్టేషన్ ఆవరణలోని రైలు ప్రయాణికులతో మాట్లాడుతూ
కోయిలకుంట్ల రైల్వే స్టేషన్ లో కనీస సౌకర్యాలు కల్పించాలి, గుంటూరు బి నంద్యాల బి తిరుపతి ట్రైన్ కు (17261/17262) స్టాప్ ను ఎంపీ శబరి సహకారంతో పునరుద్ధరించారన్నారు. వారాంతపు స్పెషల్ ట్రైన్ నాందేడ్ బి చర్లపల్లి బితిరుపతిబిధర్మవరం (07189/07190) రైళ్లకు కోవెలకుంట్ల లో స్టాప్ ఏర్పాటు చేశామన్నారు.
%ISO% ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ఫెసిలిటి అందించాలి
ప్రయాణికులకు లిఫ్ట్ సౌకర్యం కలిగించాలి
కోవెలకుంట్ల పట్టణం నుంచి రైల్వే స్టేషన్ పోయే మార్గంలో కొత్త రోడ్డు ను ఏర్పాటు చేయాలని, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని,
కోయిలకుంట్ల , బనగానపల్లి లలో రైలు టికెట్ రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, స్టేషన్ లో ట్రైన్ నేమ్ డిజిటల్ డిస్ప్లే బోర్డు లు, బోగీల వరుస క్రమం బోర్డులు ఏర్పాటు చేయాలని,
ఉదయం పూట డెమో ట్రైన్ లో టాయిలెట్ ఫెసిలిటీ ఉన్న బోగీలు ఏర్పాటు చేయాలని,
ముఖ్యంగా మహిళల, చిన్న పిల్లలు , సీనియర్ సిటిజన్ ల కొరకు పగటి పూట రేణిగుంట నుంచి నంద్యాల బి రేణిగుంట నూతన మేమూ ట్రైన్ ను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుకొంటున్నారని రైలు ప్రయాణికుల సలహాలు, సూచనలు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పనిచేస్తానని వెంకటరంగయ్య తెలిపారు.

## కొత్తూరు సుబ్బరాయనికి 1 లక్ష 50 వేలు విరాళం..!

**ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఆగస్ట్ 04:**
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయమునకు భక్తులు ఒక లక్షా యాభై వేలు విరాళంగా ఇచ్చినట్లు ఈవో యం.రామక్రిష్ణ సోమవారం తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణము కు చెందిన ఏ.నాగప్రసాదు వారి కుటుంబ సభ్యుల పేరున అన్నదానం నిర్వహించుట నిమిత్తం ఒక లక్ష రూపాయలు, కర్నూలు జిల్లా ఆదోని పట్టణముకు చెందిన కమలాపురం వెంకటేష్ కుమారుడు కె.అవినాష్ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి నిమిత్తం 50 వేల రూపాయలు విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు మరియు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి. - జిల్లా ఎస్పీ.అధిరాజ్ సింగ్ రాణా.**




**ఆంధ్ర ప్రగతి నందిగా జిల్లా క్రైమ్ ఆగస్టు 4:**
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 97 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.
1). ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు గ్రామంలో ప్రభుత్వం వారు నాకు మంజూరు చేసిన భూమిలో గత 20 సంవత్సరాల నుండి అనుభవంలో ఉన్నాను కానీ ఇప్పుడు ఇదే గ్రామానికి చెందిన దావీదు అను అతను ఈ పొలం నాది అని దౌర్జన్యంగా నా పొలం దున్ని నష్టపరిచినాడని నాకు న్యాయం న్యాయం చేయండని కోటకందుకూరు గ్రామానికి చెందిన విజయకృష్ణుడు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.2).నంద్యాల టౌన్ నందమూరి నగర్ కు చెందిన బి. రాముడు అనే వ్యక్తి నా కూతురికి ఉద్యోగం ఇప్పిస్తానని 2,33,000/- రూపాయలు తీసుకొని 1,40,000/-రెండు సంవత్సరాల తర్వాత తిరిగి ఇచ్చాడు.మిగిలిన డబ్బులు ఇవ్వమని అడగగా ఇవ్వకుండా నన్ను బెదిరిస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని తిమ్మాపురం గ్రామానికి చెందిన గోపాల్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.3).వార్త ఆఫీస్ దగ్గర కర్నూల్ టౌన్ నందు నివాసం ఉంటున్న వి. లక్ష్మీదేవి అను వ్యక్తి దగ్గర రెండు లక్షలు కు చీటీ వేసినాను. చీటీ పూర్తయి సుమారు ఎనిమిది నెలల కావస్తున్న డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తుందని నాకు న్యాయం చేయండని బేతంచెర్ల మండలం కొలుములపల్లి గ్రామానికి చెందిన సురేంద్రబాబు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.4).ఆళ్లగడ్డకు చెందిన రామోజీరావు అను వ్యక్తి నాకు హౌసింగ్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి నా వద్ద నుండి 5,50,000/-రూపాయలు డబ్బులు తీసుకొని ఒక అపాయింట్మెంట్ ఇచ్చినాడు. అది తీసుకొని హౌసింగ్ డిపార్ట్మెంట్ వద్దకు వెళ్లగా ఇది నకిలీదని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారు చెప్పడం జరిగింది. నా వద్ద డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా నన్ను మోసం చేసిన రామోజీరావు పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని దొర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామానికి చెందిన నాగరాజు గారు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

## రాష్ట్రస్థాయి జూడో అటల పోటీలకు విద్యార్థిని ఆఫీఫా ఎంపిక.

**పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవిందరాజు.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఆగస్టు 04:**
రాష్ట్ర స్థాయి జూడో అటల పోటీలకు శిరివెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అఫీఫా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవిందరాజు అన్నారు. నంద్యాల జిల్లా లో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ జూడో ఎంపిక పోటీలలో శి రివెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరివెళ్ళకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని ఆఫిఫా 48 కేజీల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవిందరాజు తెలియ జేశారు.ఈ విద్యార్థిని విజయ వాడ కేంద్రంగా మంగళగిరిలో ఈనెల 9 ,10 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలలో పాల్గొంటుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి తెలియజేశారు.

## కదం తొక్కిన విద్యార్థి లోకం.

**పీ డీ ఎస్ యూ ఆధ్వర్యంలో భారీ విద్యార్థి ప్రదర్శన.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 04:**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులు ఆగస్టు 4 ,5 ,6 తేదీలలో నంద్యాల పట్టణంలో జరగనున్నాయి. ఈ శిక్షణా తరగతులలో మొదట రోజు భాగంగా నంద్యాల పట్టణంలో వేలాదిమంది విద్యార్థులతో పద్మావతి నగర్ సర్కిల్ నుండి రామకృష్ణ ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నినదించారు. ర్యాలీ అనంతరం రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్య వక్తగా మాజీ పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శేషపాణి , పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.భాస్కర్, ఎం. వినోద్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్పొరేటర్లుకు ఊడిగం చేస్తుందని ధ్వజమెత్తారు. విద్యార్థి హక్కులను, విద్యార్థి సమస్యలపై పనిచేస్తున్న సంస్థలు, మరియు ఇతర వ్యక్తులు పాఠశాలలోకి ప్రవేశం లేదని కూటమి ప్రభుత్వం ఆగస్టు 1వ తేదీన చీకటి జీవోను తెచ్చిందని అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా పాఠశాల విద్యారంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేటందుకు ఈ చీకటి జీవో తెచ్చారని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ జీవోను రద్దు చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన విద్యారంగ సమస్యలు అపరిష్కృతంగానే మిగిలి ఉన్నాయి. కేజీ నుండి పీజీ వరకు విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. జీవో నెంబర్ 19, 21 ,77, 107 ,108 జీవోలను రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. కె జునైద్ భాష, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ కుమార్,ఏఐకేఎంఎస్ నాయకులు శంకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మనమిత్ర సేవలు సద్వినియోగం చేసుకోవాలి.

**-ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఆగస్టు 04:** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసుల శర్మ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మనమిత్ర వాట్సాప్ గవర్నమెంట్ ప్రజల చేతిలో ప్రభుత్వం ద్వారా ప్రజలు ప్రభుత్వ సేవలను వాట్సాప్ లో సులభంగా పొందవచ్చన్నారు. 9552300009 అనే మన మిత్ర వాట్సాప్ ద్వార 200 సేవలను సులభంగా పొందవచ్చున్నారు. ప్రభుత్వం సూచించిన నెంబర్ మినహా మిగిలిన నంబర్లకు మెసేజ్ లు చేసి సమాధానాలు చెప్పి మోసపోవద్దని ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో తెలియజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రూ.7.08లక్షల కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

## కేంద్రమంత్రి పంకజ్ చౌదరి వెల్లడి




**న్యూఢిల్లీ,ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**
2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు- ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది.

# రఘురామపై కానిస్టేబుల్ కేసు

## ఇక దీనిని కొనసాగించలేనని సుప్రీంకు వివరణ

## అఫిడవిట్ సమర్పించాలని ఆదేశిస్తూ విచారణ వాయిదా



**న్యూఢిల్లీ,ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా వై క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి... ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు. వరుస ఘటనలకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ న్యాయవాదిని ఆదేశించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. అదే సమయంలో ఫిర్యాదు దారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. ఇకపై ఈ కేసును కొనసాగించేందుకు సిద్దంగా ఆయన లేరని తనకు సమాచారం పంపినట్లు- ఫరూక్‌భాష న్యాయవాది తెలిపారు. అందుకు అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణను రెండు వారాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం




**అమరావతి,ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి** ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేయించారు. తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్ కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలు అందించారు. 2010-14 మధ్య జీఎంసీ తరఫున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

# సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

## రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక

### ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**
సుప్రీంకోర్టు సోమవారం రాహుల్ గాంధీకి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. 2020 గల్వాన్ వ్యాలీలో జరిగిన ఘర్షణల గురించి ఆయన చేసిన కామెంట్స్ కారణంగా ఈ హెచ్చరిక చేసింది. రాహుల్, తన భారత్ జోడో యాత్రలో చైనా 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని పేర్కొన్నారు. ఆ మాటలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల బెంచ్ రాహుల్‌ని సీరియస్‌గా ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కాదా అని జస్టిస్ దత్తా అడిగారు. మీరు అక్కడ ఉన్నారని, మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా అని అడిగింది. రాహుల్ తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదించారు. రాహుల్ అలాంటి మాటలు చెప్పకపోతే, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎలా ఉంటారని సింఘ్వీ అన్నారు. దీనికి జస్టిస్ దత్తా మరి ఇలాంటివి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అయినా, ఈ కేసును కొట్టివేయాలన్న రాహుల్ విజ్ఞప్తిపై కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ కేసు కొనసాగనుందని చెప్పింది. సింఘ్వీ, ఈ కేసులో కొన్ని తప్పులు జరిగాయని చెప్పారు. పోలీసులు రాహుల్‌కి ముందస్తు విచారణ అవకాశం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని వాదించారు. గతంలో, మే నెలలో అలహాబాద్ హైకోర్టు కూడా రాహుల్ పిటిషన్‌ను తిరస్కరించింది. లక్నోలో ప్రత్యేక కోర్టు రాహుల్‌కు ఫిబ్రవరిలో సమన్స్ జారీ చేసి, ఆయనపై విచారణకు ఆదేశించింది. హైకోర్టు జడ్జి సుభాష్.. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు అంటే సైన్యాన్ని అవమానించేలా మాట్లాడే హక్కు కాదని పేర్కొన్నారు.

# నిరుద్యోగల జీవితాలతో

# చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం.

## తప్పుడు తడకలతో కి విడుదల చేసిన విద్యాశాఖ కన్వీనర్.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 04:**
జూలై 1వ తేదీ ఫస్ట్ షిఫ్ట్ లో జరిగిన పరీక్షలో నాలుగు తప్పులను ఆన్లైన్ ద్వారా విద్యాశాఖ అధికారులకు పంపించినా కూడా తప్పులను ఒప్పులోగా కి విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
నిరుద్యో ప్రముఖ దినపత్రిక ఈనాడులో ప్రచురించడం జరిగినదిగ ఉపాధ్యాయ విద్యార్థులకు డీఎస్సీలో అన్యాయం జరుగుతే హైకోర్టు నందు ప్రజా ఫిర్యాదుల వాయిద్యం కింద పిల్ వేస్తామని హెచ్చరిక జారీ చేసిన నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజ్ గౌడ్ సోమవారం రోజు స్థానిక ముక్తేశ్వరాలయంలో వినియోగదారుల సంఘ సమావేశంలో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వము ఉన్నప్పుడు నార్మలైజేషన్ విధానము లేకుండా పరీక్షలను పెట్టి వేలాది మంది విద్యార్థులకు ఒకరోజు ఈజీగా మిగతా రోజులన్నీ కష్టంగా పరీక్షలను నిర్వహించి నార్మలైజేషన్ విధానం లేకుండా ఉన్నందువలన వేలాదిమంది విద్యార్థులు ఉపాధ్యాయ ఉద్యోగమును పొందలేకపోయారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 90 రోజుల గడువు లేకుండానే ఉపాధ్యాయ పరీక్షలను నిర్వహించడం చాలామంది నిరుద్యోగులు పరీక్షలు సరిగ్గా రాయకుండా నష్టపోవడం జరిగినది ప్రాథమిక కీ నందు తప్పులను ఆన్లైన్ ద్వారా తెలియజేయాలని విద్యాశాఖ కన్వీనర్ ఆదేశాలు జారీ చేశారు. అందుకు అనుగుణంగా జులై 1వ తేదీ ఫస్ట్ షిఫ్ట్ నందు పరీక్షలలో నాలుగు తప్పులు ఉన్నాయని విద్యాశాఖ డెస్క్ నాకు ఆన్లైన్ ద్వారా నెల్లూరు జిల్లా విద్యార్థి పంపించడం జరిగినది. ఆ తప్పులను విద్యాశాఖ అధికారులు ఏమాత్రం లెక్క చేయకుండా ఫైనల్ కీ విడుదల చేయడం జరిగినది జులై ఒకటో తేదీ ఫస్ట్ షిఫ్ట్ లో రాసిన విద్యార్థులు రెండు మార్కులు నష్టపోవాల్సి వస్తుంది అర్థ మార్పుతో కూడా వేలాది మంది విద్యార్థుల తలరాతలు మారుతాయి అటువంటిది తప్పులను ఏమాత్రం లెక్క చేయకుండా కూటమి ప్రభుత్వం దుర్మార్గమైన చర్యలు తీసుకుంటుంది యోగా శిక్షణా తరగతులను నిమిత్తం దేశ ప్రధాని ఆంధ్రకు వస్తున్నారని 20వ తేదీ జరగాల్సిన పరీక్షలు 11 రోజులు మార్చి జూలై 1 రెండవ తేదీ పరీక్ష పత్రాలను పాఠ్యాంశంలో లేని విషయాలను గ్రూప్ టూ లెవెల్ లో పరీక్ష పత్రాలను ఇస్తూ వేలాదిమంది విద్యార్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందుటకు అన్యాయానికి గురి చేశారు ప్రముఖ దినపత్రిక ఈనాడు పేపర్ నందు నెల్లూరు విద్యార్థి ఇచ్చిన పేపర్ ప్రకటనను ఈనాడు పేపర్ ప్రచురించడం జరిగినది. పత్రిక ప్రకటనను చూసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే జులై నెలలో జరిగిన ఒకటవ తేదీ ఫస్ట్ షిఫ్ట్ నాలుగు తప్పులను సరిచూసి రెండు మార్కులు కలపవలసినదిగా నిరుద్యోగుల తరపున నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ అభ్యర్థించుచున్నారు. ఇదే విధంగా అన్యాయం జరిగితే రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు మున్సిపల్ ఎన్నికలు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు నిరుద్యోగ ఉపాధ్యాయులు ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆల శ్రీరాములు వెల్దుర్తి మండల మాదాపురం మద్దయ్య మల్లికార్జున స్వామి కోటిపల్లి రవికుమార్ రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డే మాజీ సీఎం జగన్.

## ఎమ్మిగనూరుకు రైల్వే లైన్ డిపిఆర్ ఆమోదమైంది.

### 200పైగా కోట్లతో బైపాస్ రోడ్డు కూడా ఆమోదం. -ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**
2008లో ఎమ్మిగనూరులో డ్రైనేజీ పనులకు ప్రభుత్వం రూ 36 కోట్లు విడుదల చేసినా నాటి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పనులు చేయించలేక పోయారని ఎమ్మెల్యే విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మిగనూరులో 2008లో ప్రారంభమైన (యుజీడి) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో జరిగిన అవినీతిపై విచారణ కమిషన్ వేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యాసంస్థలతో పాటు ఎమ్మిగనూరులోనూ ఈ ఏడాది ప్రవేశాలు తగ్గాయంటూ ఓ దినపత్రికలో అసత్య కథనాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఈ ఏడాది అధికంగా విద్యార్థులు చేరారని ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థను గాడిలో పెట్టారని, గత వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు పేరుతో దోపిడికి గురైన విద్యావ్యవస్థను సరిచేసుకుంటూ వస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పది సెంట్లు ఉన్నవారు అర్హులని, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 38,318 మంది రైతులకు 26 కోట్లు వారి అకౌంట్లో మొదటి విడత నగదు జమ అయిందని తెలిపారు. ఇవన్నీ జరిగిన మంచిని చెడుగా చూపడం మంచి పద్ధతి కాదని దీన్ని ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చే కిసాన్ నిధులతో కలిసి ఏటా రైతులకు రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల్లో స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. 2014లో తాను గెలిచాక 95 శాతం డ్రైనేజీ పనులు పూర్తిచేశామని వెల్లడించారు. 2019 ఎన్నికల్లో గెలిచిన కేశవరెడ్డి అవే పనులకు మళ్లీ రూ 26 కోట్లు కావాలని నాటి ఆర్థిక మంత్రి బుగ్గనని కోరినా రూపాయి కూడా విడుదల చేయలేదని గుర్తు చేశారు. తమ హయాంలో డ్రైనేజీ పనులు పూర్తిచేశామని ఇప్పుడు వైసీపీ నేతలు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు.వైసీపీ ఇంచార్జ్ బుట్టా రేణుక వారి వర్గం ఆరోపణలు మేరకు కేశవరెడ్డిపై విచారణ కమిషన్ వేయించడంతో పాటు డ్రైనేజీ పనులు కూడా చేపడతాం అని తెలిపారు. మద్యం కుంభకోణంలో అందరి వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయని పక్కాగా సాక్ష్యాధారాలు సేకరించి ప్రభుత్వం సరైన సమయంలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చేశారు. మద్యం స్కామ్‌లో ఎవరూ తప్పించుకోలేరని పేర్కొన్నారు. అలాగే నా తండ్రి మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి కళ.. ఎమ్మిగనూరు రైల్వే లైన్ డిపిఆర్ ఆమోదం అయిందని తెలిపారు. అలాగే ఆర్డీఎస్ ప్రాజెక్టును పున ప్రారంభించడం జరుగుతుందని, ఎమ్మిగనూరుకు 200 కోట్లతో బైపాస్ రోడ్డు కూడా ఆమోదం అయినట్లేనని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ కౌన్సిలర్లు, మండల కన్వీనర్ లో, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పిజి వైద్య కోర్సుల్లో ప్రభుత్వ కోటా

## 15శాతం పనిచేసే వైద్యులకు రిజర్వ్ -వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అమరావతి,ఆగస్టు 4ఆంధ్ర ప్రగతి**
2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్,నాన్ -క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు- ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీ లు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వైద్యరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు. 2025-26 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి. ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ - క్లినికల్ కోర్సుల్లో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజీయాలజీ, ఫారెన్సిక్ మెడిసిన్, మైక్రోయ్బాలజీ, పాథాలజీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్. 1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ- 2028-29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి వెల్లడించారు.



రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు- వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద లభించే 50శాతం పి.జి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ కోటా మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి. 15 శాతం రిజర్వేషన్ ప్రకారం 7 క్లినికల్ విభాగాల్లో 154 సీట్లు-, 9 నాన్ -క్లినికల్ విభాగాల్లో 30???రిజర్వేషన్ మేరకు 118 సీట్లు- ప్రభుత్వ వైద్యులకు అందుబాటు-లో ఉంటాయి. ఈ విధంగా మొత్తం 272 సీట్లను ప్రభుత్వం పీ హెచ్ సి వైద్యులకుకేటాయించింది. 2024-25 విద్యా సంవత్సరంలో జరిగిన పిజి వైద్య విద్య ప్రవేశాల్లో 312 మంది ప్రభుత్వ వైద్యులు ప్రవేశాలు పొందారు. ప్రభుత్వ వైద్యుల డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. గతానికి భిన్నంగా మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయ్యేవరకు పజి కోర్సుల్లో ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలను కల్పించాలన్న డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటి వరకు.. రెండవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత ప్రభుత్వ వైద్యులకు కేటాయించిన సీట్లలో మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించేవారు. ఈ సంవత్సరం జరిగే ప్రవేశాల్లో.. మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయిస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ పిహెచ్ సి ల్లో 3 సంవత్సరాల సర్వీసు చేసిన వైద్యులు పిజి కోర్సుల్లో రిజర్వేషన్ కోటాలో ప్రవేశాలు పొందేందుకు అర్హులు.

# భారత్ అద్భుత విజయం

**రసవత్తరంగా సాగిన మ్యాచ్**

**భారత్ 6 పరుగుల తేడాతో విన్**

**ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమం**





లండన్ ఓవల్ టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. ఐదో మ్యాచ్‌లో నెగ్గాలంటే 35 పరుగులు కాపాడుకుంటూ, నాలుగు వికెట్లు పడగొట్టాల్సిన దశలో టీమ్‌ఇండియా అద్భుతంగా పోరాడింది. 339-6తో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్?ను 367 పరుగులకే ఆలౌట్ చేసింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్?లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్?ల సిరీస్ 2-2తో సమం అయ్యింది. 339-6తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్, మరో 28 పరుగులు చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 367 స్కోర్?కే ఆలౌటైంది. ఐదో రోజు ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వికెట్లతో, 35 పరుగులు కావాల్సిన దశలో ఆట ప్రారంభించింది. ఈ దశలో టీమ్‌ఇండియా ఐదో రోజు తొలి ఓవర్?లోనే జెమీ స్మిత్ వికెట్ తీసింది. ఆ తర్వాత జెమ్మీ ఓవర్టన్, జోష్ టంగ్ వికెట్లు కూడా తొందరగానే కూల్చినా, గస్ అట్కిసన్ (29 బంతుల్లో 17 పరుగులు) పోరాడాడు. మరోవైపు, గాయపడిన వోక్స్ బ్యాటింగ్?కు వచ్చాడు. ఈ దశలో అట్కిసన్ పోరాడాడు. వీలుచికినప్పుడల్లా పరుగులు సాధిస్తూ, టీమ్‌ఇండియా అభిమానుల్లో గబులు రేపాడు. కానీ, చివర్లో సిరాజ్ అద్భుత బంతికి అట్కిసన్?ను బౌల్డ్? చేసి జట్టుకు విజయం ఖరారు చేశాడు. టీమ్‌ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 5, ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్?లో తొలి మ్యాచ్?లో ఇంగ్లాండ్ నెగ్గాగ, ఎడ్జ్?బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్?లో భారత్ విజయం సాధించింది. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమ్‌ఇండియా పోరాడి ఓడింది. నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్ మరోసారి భారత్?పై పైచేయి సాధించి నెగ్గింది. దీంతో నాలుగు టెస్టులు ముగిసేసరికి ఇంగ్లాండ్ 2-1తో లీడ్?లోకి వెళ్లింది. తాజాగా లండన్ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్?లో టీమ్‌ఇండియా అద్భుతంగా పోరాడి 6 పరుగుల విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2తో సమం అయ్యింది.

భారత్ చారిత్రాత్మక విజయానికి 5 ప్రధాన కారణాలు..

ఓవల్ టెస్ట్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంత తక్కువ తేడాతో భారత్ విజయం సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఐదో టెస్టులో భారత్ విజయం అందుకోవడంతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2తో డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్ కేవలం 224 పరుగులకే ఆలౌట్ కావడం నుంచి 6 పరుగుల చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం వరకు చాలా అద్భుతాలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత జట్టు విజయం సాధించడానికి దోహదపడిన ఐదు విషయాలు గురించి తెలుసుకుందాం. జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్ట్ ఆడటం లేదు, కాబట్టి మహ్మద్ సిరాజ్ భారత్ అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్. పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తూ, అతను మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ మానసికంగా చాలా బలంగా కనిపించాడు, అతని ప్రతి బంతి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ముప్పతిప్పలు పెట్టింది. అతని బాడీ లాంగ్వేజ్ చూసి, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్ బౌలింగ్ కూడా చాలా భిన్నంగా కనిపించింది. సాధారణంగా భారత జట్టు లీడ్ బౌలర్ బాగా రాణిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అతనికి మద్దతు లభించదు. ఓవల్ టెస్ట్‌లో, ఒకవైపు, మహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తూ 9 వికెట్లు పడగొట్టాడు, అయితే ప్రసిద్ధ్ కృష్ణ అతనికి పూర్తి మద్దతు ఇచ్చి మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా, భారత జట్టు యాజమాన్యం బ్యాటింగ్‌లో ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 153 పరుగులకే 6 వికెట్లు కోల్పోగా, చివరి 4 వికెట్లు 71 పరుగులు జోడించి భారత్ గౌరవప్రదమైన స్కోరును 224కు చేర్చింది. రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి వాషింగ్టన్ సుందర్ 53 పరుగులు చేసి, భారత స్కోరును 400కి దగ్గరగా తీసుకెళ్లాడు. సుందర్ ఇన్నింగ్స్ ఆడి ఉండకపోతే, ఇంగ్లాండ్‌కు 330-340 లక్ష్యాన్ని సాధించి ఉండేది. ఐదో రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి 35 పరుగులు చేయాల్సి వచ్చింది. ఐదో రోజు కేవలం 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత, భారత జట్టుకు కొత్త బంతి అందుబాటులో ఉంది. సిరాజ్, కృష్ణ పాత బంతిని చాలాసార్లు స్వింగ్ చేస్తున్నారు, దీని కారణంగా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు. భారతదేశం కొత్త బంతిని తీసుకొని ఉంటే, బహుశా అది పాత బంతి కంటే ఎక్కువగా బౌన్స్ అయ్యేది, అటువంటి పరిస్థితిలో ఆడటం బ్యాట్స్‌మెన్‌కు ఈజీ అయ్యేది. యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌కు ముందు 8 ఇన్నింగ్స్‌లలో 323 పరుగులు చేశాడు. అదే సమయంలో, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోని చివరి 6 ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ నిరంతరం విఫలమై ఉన్నాడు. చివరగా, ఓవల్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యంలోకి వచ్చినప్పుడు జైస్వాల్ సెంచరీ చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, జైస్వాల్ 118 పరుగులు చేసి తన దాహాన్ని తీర్చుకున్నాడు. అతని కారణంగా, భారతదేశం రెండవ ఇన్నింగ్స్‌లో 396 పరుగులను చేరుకోగలిగింది.


## క్రిస్ వోక్స్ రియల్ హీరో..!



క్రికెట్‌లో ఒంటి చెత్తో బ్యాటింగ్ అంటే మాటలు కాదు. ఒకవైపు వికెట్లు పడిపోతుంటే.. తన తోటి ఆటగాళ్లు క్యాబిన్‌కి పరుగు పెడుతుంటే.. క్రీజ్ మీద ఒంటరిగా నిలబడి జట్టు గౌరవాన్ని కాపాడే బ్యాట్స్‌మెన్ నిజంగా హీరో. అలాంటి సందర్భాల్లో జట్టుకు పునాదిగా నిలిచేవాడే అసలైన వీరుడు. అలాంటి ఓ సందర్భమే ఓవల్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో జరిగింది. లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ వేదికగా భారత్ ,ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా అద్భుతం చేసింది. ఇంగ్లాండ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ కొట్టి.. సిరీస్‌ను సమం చేసింది. ఇంగ్లాండ్ పై ఓడిపోయే టెస్టులో 6 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ నమోదు చేసింది. ఐదో రోజు గెలుపుకి నాలుగు వికెట్లు కావాల్సి ఉండగా.. భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ 5 వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లు తీసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు..ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో క్రిస్‌వోక్స్ గాయపడిన సంగతి తెలిసిందే. బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ క్రిస్ వోక్స్ గాయపడగా.. అతని భుజానికి తీవ్ర గాయమైంది. గాయం కారణంగా అతడు చేతికి స్లింగ్ తగిలించుకుని కనిపించాడు. దీంతో అతను ఈ మ్యాచ్‌కు పూర్తిగా దూరమైనట్లేనని అందరూ భావించారు. ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఒక్కొక్కరిగా పెవిలియన్‌కి వెళ్తుండటం.. మరో వికెట్ పడితే మ్యాచ్ భారత్ గెలవడం ఖాయం అనుకున్నప్పుడు.. అప్పుడు వచ్చాడు క్రీజులోకి క్రిస్ వోక్స్. అవసరమైతే క్రిస్ బ్యాటింగ్ చేస్తాడని జో రూట్ ముందుగానే చెప్పినట్టుగానే.. తన జట్టును ఓటమి నుంచి తప్పించడానికి క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కి వచ్చాడు. చేతికి గాయం కావడంతో ఒంటి చేత్తో బ్యాటుని పట్టుకుని క్రీజులోకి వచ్చాడు క్రిస్ వోక్స్. దీంతో అతనికి స్ట్రైయిక్ ఇవ్వకుండా గస్ అట్కిన్సన్ బ్యాటింగ్ చేయడం మొదలెట్టాడు. క్రిస్ వోక్స్ 11వ ఆటగాడిగా బ్యాటింగ్‌కు వచ్చినప్పటికీ.. ఒక బాల్ కూడా ఫేస్ చేయకముందే.. ఇండియా బౌలర్లు మ్యాజిక్ చేయడంతో ఇన్నింగ్స్ ముగిసిపోయింది.

## కోహ్లీ.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకో


### కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు





వల్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ మధ్య కీలకమైన ఐదో టెస్టు జరుగుతున్న వేళ, విరాట్ కోహ్లీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లీని టెస్టు క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్ నిర్ణయంపై పునరాలోచించాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశానికి కోహ్లీ అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. థరూర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్?గా మరింది. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు కోహ్లీ ప్రకటించారు.నేను ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీని కొన్నిసార్లు మిస్ అయ్యాను. ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆయన లేని లోటు ఎంతగానో కనిపించింది. ఆయన అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యాలను పక్కన పెడితే, ఆయన ఓర్పు, అభిరుచి, మైదానంలో ప్రేరణ కలిగించే స్వభావం, ఆయన ఉనికి బహుశా ఫలితాన్ని మార్చగలిగే అంశాలు. విరాట్, దేశానికి మీ అవసరం ఉందని అన్నారు. అయితే, థరూర్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీంతో కోహ్లీ అభిమానులు, క్రికెట్ లవర్స్ థరూర్ ట్వీట్?ను కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. చాలా మంది అభిమానులు థరూర్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌లోకి తిరిగి రావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్ పటిష్టమైన ప్రదర్శన కనబరిచినప్పటికీ సగటు అభిమాని మైదానంలో 'కింగ్ కోహ్లీ' లేని లోటు స్పష్టంగా కనిపించినట్లు శశి థరూర్ చెప్పుకొచ్చారు.36 ఏళ్ల విరాట్ కోహ్లీ భారత క్రికెట్ చరిత్రలో అనేక మైలురాళ్లను అధిగమించారు. ఆయన భారత్ తరపున 123 టెస్టు మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌ల్లో ఆయన 46.85 సగటుతో 9230 పరుగులు సాధించారు. టెస్టు క్రికెట్‌లో కోహ్లీ బ్యాట్ నుంచి 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోరు 254లి (నాటౌట్). కోహ్లీ భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ కూడా. ఆయన నాయకత్వంలో భారత జట్టు 68 టెస్టులలో 40 విజయాలను నమోదు చేసింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే టీమ్ ఇండియా ఓటమి పాలవగా, 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

## విడాకులపై సైనా-కశ్యప్ యూటర్న్




ఇటీవలె విడిపోతున్నట్లు ప్రకటించిన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ మళ్లీ ఒక్కటయ్యారు. ఈ మేరకు “మళ్లీ ప్రయత్నిస్తున్నాం” అంటూ సైనా శనివారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. “కొన్నిసార్లు దూరం వల్ల ఉనికి విలువ తెలుస్తుంది. బంధాన్ని కొనసాగించేందుకు మేము మళ్లీ ప్రయత్నిస్తున్నాం” అని పోస్ట్‌లో పేర్కొంది. కశ్యప్‌తో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేశారు.కాగా, అంతకుముందు గత నెలలో సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తమ ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్వయంగా సైనా వెల్లడించారు. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం తాను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సైనా ప్రకటించారు. “జీవితం కొన్నిసార్లు మనల్ని విభిన్న మార్గంలోకి తీసుకెళ్తుంది. సుదీర్ఘ చర్చలు ఎన్నో ఆలోచనల తర్వాత నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ప్రశాంతతను ఎంచుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతకు గౌరవం ఇస్తారని భావిస్తున్నాం” అని సైనా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుండగా వీరి మధ్య స్నేహం మొదలైంది. ఆ తర్వాత ప్రేమగా మారగా, 2018లో సైనా, కశ్యప్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గత కొంతకాలంగా వరుసగా గాయాల బారిన పడిన సైనా, ఫామ్‌ను కోల్పోయారు. చివరిసారిగా 2023 జూన్‌లో ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో ఆడారు. తాను ఆర్థ్రైటిస్‌తో బాధపడుతున్నట్లు గతేడాది ప్రకటించిన సైనా, కెరీర్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. సైనా ఒలింపిక్ కాంస్య పతకం, ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకింగ్‌తో ప్రపంచ ఐకాన్‌గా మారారు.సైనా అద్భుత కృషికి గానూ 2009లో అర్జున అవార్డు, 2010లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డులన్ను ఆమె అందుకున్నారు. సైనా ప్రధాన బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే కాక వివిధ ట్రోఫీలు, పతకాలను కూడా సాధించారు. క్రీడల్లో ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్‌ను కలిగి ఉన్న ఏకైక భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డ్ నెలకొల్పారు. మరోవైపు, కాంపిటీటివ్ బ్యాడ్మింటన్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కశ్యప్, ఆ తర్వాత కోచింగ్‌పై దృష్టిపెట్టారు. కశ్యప్ ప్రపంచ టాప్ 10లోకి ప్రవేశించి 2014 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాన్ని గెలుచుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒక భారతీయ బ్యాడ్మింటన్ ఆటగాడు కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించడం అదే తొలిసారి.

# భగవంత్ కేసరి సీక్వెల్‌కు ప్రయత్నిస్తా




గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన ‘భగవంత్ కేసరి’ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషనల్ హిట్ అందుకుందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు అనిల్ రావిపూడి పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించగా, ఈ సినిమాకు ప్రేక్షకులను నుంచి మంచి స్పందన దక్కింది. ఇక ఈ సినిమా తాజాగా 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బెస్ట్ తెలుగు చిత్రం గా అవార్డును అందుకుంది. అయితే, ఈ సినిమాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇక తమ సినిమాలో మంచి మెసేజ్ ఉండటంతో నేషనల్ అవార్డు గెలుచుకుందని నందమూరి బాలకృష్ణ సంతోషం వ్యక్తం చేశాడు. అయితే, ఈ చిత్ర సీక్వెల్‌పై దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా ఓపెన్ అయ్యాడు. ఈ సినిమాకు సీక్వెల్ చేయాలని తనకు కూడా ఉందని.. సరైన టైమ్ వచ్చినప్పుడు తప్పకుండా సీక్వెల్ ప్లాన్ చేసేందుకు ప్రయత్నిస్తానంటూ ఆయన కామెంట్ చేశాడు. దీంతో భగవంత్ కేసరి చిత్ర సీక్వెల్ ఒకవేళ ఉంటే, అది ఎలాంటి కంటెంట్‌తో వస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.




# జటాధర ఫస్ట్ లుక్

## : విభిన్న రూపాల్లో సుధీర్ బాబు, సోనాక్షి

టాలీవుడ్‌లో లేటెస్ట్ గా మైథాలజీ సినిమాలకు మంచి రెస్పాన్స్ అందుతున్న విషయం తెలిసిందే. ఇక ఆ రూట్లో హాట్ టాపిక్‌గా మారిన చిత్రం ‘జటాధర’. సుధీర్ బాబు, బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ఓ వర్గం ఆడియెన్స్ ను మొదటి నుంచి ఎంతగానో ఎట్రాక్ట్ చేస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్‌తో పాటు పలువురు పేరున్న నిర్మాతలు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముఖ్యంగా, మైథాలజీ ఆధారంగా ఒక కొత్త కథను అందించనున్న ఈ ప్రాజెక్ట్ టీజర్‌కు ముందు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ తో మరింత హైప్ క్రియేట్ చేసుకుంది. ఈ సినిమాకు సంబంధించి మొదటిసారి సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. దర్శకులు వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్‌లు కలిసి రూపొందిస్తున్న ఈ చిత్రం వీఎఫ్ఎక్స్, స్టోరీటెల్లింగ్‌తో పాటు, మైథలజీ ఫాంటసీ కనెక్షన్ తో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో తీర్చిదిద్దనున్నట్టు సమాచారం. నిర్మాతల వివరణ ప్రకారం, ఇది మల్టీ లెవెల్ మైథాలజీ యూనివర్స్‌కు ఓ మెయిన్ ట్రెండ్ అని చెబుతున్నారు. లేటెస్ట్ గా రిలీజ్ చేసిన పోస్టర్‌తో ఈ అంచనాలు మరింత పెరిగాయి. రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సుధీర్ బాబు లార్డ్ శివుడి భక్తుడిగా త్రిషులం పట్టుకుని ఆకట్టుకున్నాడు. ఫిట్నెస్ విధానం, ఆ పవర్ బాడీ లాంగ్వేజ్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశాడు. వెనుక శివుడి రూపాన్ని పవర్ఫుల్ గా, ఆగ్రహంగా ప్రెజెంట్ చేయగా, అలాగే ఫ్లిప్ వర్షన్‌లో సోనాక్షి సిన్హా ధనపిశాచినిగా అగ్ని సంహారం చేసే విధంగా చూపించడం కాంబినేషన్‌ను మరింత హైలైట్ చేసింది. ఆమె చుట్టూ కాలిన చెట్లు, పాథాళ లోకాన్ని సూచించే క్రియేటివ్ మూడ్‌తో పోస్టర్ డిజైన్ ఆకట్టుకునేలా ఉంది.



# హీరోలకు పోటీగా తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. దశాబ్దంకు పైగా స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో వెలుగు వెలిగిన తమన్నా ఇప్పుడు కాస్త ప్రాధాన్యత తక్కువ ఉన్న పాత్రలు చేస్తూ, సీనియర్ హీరోల సినిమాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేని సినిమాలు చేయడం మనం చూస్తున్నాం. తమన్నా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు, కానీ ఆమె వయసు పెరగడం వల్ల ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. అందం విషయంలో మునుపటితో పోల్చితే ఏమాత్రం తగ్గని కారణంగా సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలకు మంచి స్పందన ఉంటుంది. పైగా తమన్నా ఎప్పుడూ ఏదో ఒక కారణం చేత వార్తల్లో ఉండటం వల్ల ఆమె గురించి అభిమానులు ఎప్పుడూ మాట్లాడుకుంటూనే ఉన్నారు. తమన్నా కొత్త వ్యాపారంకు ఏర్పాట్లు సినిమాల్లో ఆఫర్లు తగ్గడంతో తమన్నా వ్యాపారంలో అడుగు పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో చాలా మంది హీరోలు ఒక వైపు నటిస్తూనే మరోవైపు వ్యాపారంలో అడుగు పెడుతున్నారు. రెండు పడవల ప్రయాణం అన్నట్టుగా కాకుండా వ్యాపారాల్లో కేవలం పెట్టుబడి వరకు పరిమితం అవుతున్నారు. సన్నిహితులతో ఆ వ్యాపారాలు రన్ చేయిస్తున్నారు. టాలీవుడ్‌లో ఉన్న దాదాపు అందరు హీరోలకు ఏదో రకమైన వ్యాపారం లేదా వ్యాపారాలు ఉన్న విషయం తెల్సిందే. కొందరు రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడం మనం చూస్తూ ఉన్నాం. హీరోలకు ఏమాత్రం తగ్గకుండా తమన్నా సైతం వ్యాపారం చేసేందుకు రెడీ అయిందని వార్తలు వస్తున్నాయి. %ూశ్రీంశీ =ఝు౧% - మృణాల్, ఆ హీరోతో డేటింగా? నిజమెంత? జ్యూవెలరీ వ్యాపారంలో తమన్నా ఫ్యామిలీ ఇప్పటికే తమన్నా ఫ్యామిలీ జ్యూవెలరీ కి సంబంధించిన వ్యాపారం లో ఉంది. తమన్నా బ్రాండ్ ఇమేజ్ కారణంగా ఆ వ్యాపారం బాగానే ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పుడు తమన్నా సరికొత్త వ్యాపారంలో అడుగుపెట్టబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఆ వ్యాపారం ఏంటి అనే విషయంలో క్లారిటీ లేదు. కానీ అందుకు సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ వర్క్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమన్నా ఏ వ్యాపారం లో అడుగు పెట్టినా ఖచ్చితంగా విజయాన్ని సొంతం చేసుకుంటుంది. కనుక ఆమె ముందు ముందు ఏ వ్యాపారాలు చేయబోతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తోటి హీరోయిన్స్ కొందరు నిర్మాణం వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో తమన్నా భవిష్యత్తులో ఆ పని కూడా చేసే అవకాశాలు ఉన్నాయి.

# నా నమ్మకం నిజమైంది



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన చిత్రం ‘కింగ్‌డమ్’. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం లో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజ న్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన ‘కింగ్‌డమ్’ చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. ఈ నేపథ్యంలో సత్యదేవ్, మీడియాతో మాట్లాడుతూ.. ‘దర్శకుడు గౌతమ్ నాకు కింగ్‌డమ్ కథ చెప్పగానే ఎలాంటి లెక్కలు వేసుకోకుం డా వెంటనే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాను.అంత నచ్చింది నాకు ఈ కథ. నా నమ్మకం నిజమై, ఇప్పుడు సినిమాకి ఇంతటి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉంది. ఎప్పుడైనా యాక్షన్ సీన్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలంటే దాని వెనుక బలమైన ఎమోషన్ ఉండాలని నేను నమ్ముతాము. ఇందులో అలాంటి ఎమోషన్ ఉంది కాబట్టే.. నా యాక్షన్ సీన్స్‌కి అంత మంచి స్పందన వస్తోంది. ఈ సినిమాలో విజయ్‌కి, నాకు ఎంతో పేరు వచ్చిందో వెంకటేష్‌కి కూడా అంత పేరు వచ్చింది. అద్భుతంగా నటించాడు. షూటింగ్ సమయంలోనే బాగా నటిస్తున్నాడని మేమందరం అనుకున్నాం. ఇప్పుడు ప్రేక్షకులు కూడా అదే మాట చెప్తున్నారు. ఒక కొత్త నటుడికి ఇంత పేరు రావడం మామూలు విషయం కాదు. ఇక విజయ్ గొప్ప నటుడు. సన్నివేశాన్ని కానీ, సంభాషణలను కానీ అతను అర్థం చేసుకొని నటించే తీరు నన్ను ఆశ్చర్యపరిచింది.నాగవంశీ గట్స్ ఉన్న ప్రొడ్యూసర్. ఒక కథను నమ్మి సినిమా చేద్దాం అనుకున్నారంటే.. ఎక్కడా వెనకడుగు వేయరు, ఏ విషయంలోనూ రాజీపడరు. పరిశ్రమలో వంశీ తనకంటూ ప్రత్యేక పంథాను సృష్టించుకున్నారు కాబట్టే.. సితార ఎంటర్టైన్మెంట్స్ ఇంత పెద్ద నిర్మాణ సంస్థగా ఎదిగింది. సినిమాలో శివ పాత్రను గౌతమ్ అద్భుతంగా మలిచారు. ఆ పాత్రలో ఎన్నో లేయర్లు ఉన్నాయి. ప్రేక్షకులు ఆ పాత్రలో ఉన్న ఎమోషన్‌కి కనెక్ట్ అయ్యి ప్రయాణిస్తున్నారు. గౌతమ్ అంత అందమైన రచన వల్లే.. నా పాత్రకు ఇంత పేరు వచ్చింది. ఇక ప్రస్తుతం నేను అరేబియన్ కడలి అనే సిరీస్ చేశాను. అమెజాన్ ప్రైమ్‌లో ఆగస్టు 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ‘ఫుల్ బాటిల్’ అనే సినిమా కూడా విడుదలకు సిద్ధమవుతోంది. వెంకటేష్ మహా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాను. ‘ఆరంభం’ ఫేమ్ అజయ్ నాగ్‌తోనూ ఓ చిత్రం చేస్తున్నాను. వీటితో పాటు మరో రెండు సినిమాలు ఉన్నాయి’ అని తెలిపారు.

# ప్రయోగాలు చేసి విజయాలు సాధించా..

## దెబ్బలు కూడా తిన్నా: నాగార్జున



“రజనీ సార్ చెప్పినట్లు ఎప్పుడూ మంచివాళ్లుగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా. ‘కూలీ’ సినిమాలో సైమన్ పాత్ర నిజంగా హీరోలాంటిది” అని ప్రముఖ సినీ నటుడు నాగార్జున అన్నారు. రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజన్ దర్శకత్వంలో ‘కూలీ’ చిత్రం రూపొందుతోంది.ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీ-రిలీజ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సినిమా సెట్స్ మీదకు వెళ్లాక బోర్ కొట్టకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు ప్రయోగాత్మక పాత్రలు చేయాలని అన్నారు.‘నిన్నే పెళ్లాడతా’ సినిమా తర్వాత ‘అన్నమయ్య’ చేస్తుంటే ఇలాంటి కథతో ఇప్పుడు అవసరమా అని కొంతమంది సూచన చేశారని తెలిపారు. తన కెరీర్‌లో ఎన్నో ప్రయోగాలు చేశానని, అలా చేయడం ద్వారా చాలా దెబ్బలు తిన్నానని, అలాగే విజయాలు కూడా సాధించానని అన్నారు.ఒకరోజు లోకేశ్ కనగరాజన్ తనను కలిసి ‘మీరు విలన్‌గా చేస్తానంటే మీకు ఒక కథ చెబుతాను. లేదంటే టీ తాగేసి వెళ్లిపోతాను’ అని అన్నారని గుర్తు చేసుకున్నారు. ‘ఖైదీ’ సినిమా చూశాక ఈ దర్శకుడితో పని చేయాలనుకున్నానని, ఆ బలమైన కోరిక దగ్గర చేసిందని వ్యాఖ్యానించారు.‘కూలీ’ కథ చెప్పిన తర్వాత తనకు చాలా ఆసక్తిగా అనిపించిందని, ఇందులో సైమన్ పాత్ర హీరోలాంటిదని పేర్కొన్నారు.

# హృతిక్, ఎన్టిఆర్‌ల హ్యాష్‌ట్యాగ్ వార్



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ ఎన్టిఆర్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం ‘వార్-2’. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో కియారా అడ్వాణీ హీరోయిన్‌గా నటిస్తుండగా.. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆగస్టు 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందుకోసం చిత్ర యూనిట్ ప్రమోషన్లు ప్రారంభించారు. అయితే సినిమా హీరోలో హృతిక్, తారక్‌లు తమదైన స్టైల్‌లో సోషల్‌మీడియాలో ప్రమోషన్స్ చేశారు. అది కూడా సోషల్‌మీడియాలోని హ్యాష్‌ట్యాగ్‌ల కోసం.మొదట ఈ సినిమా గురించి హృతిక్ రోషన్ పోస్ట్ పెట్టారు. ‘వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రతీ పోస్ట్‌కు ‘HrithikVSNTR అనే దాన్ని జోడించండి. ఈ ట్యాగ్‌తో నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను’ అని పోస్ట్ చేశారు. దీనిపై ఎన్టిఆర్ స్పందిస్తూ.. ‘అప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..! NTRvsHrithik అనేది ఉపయోగించుకోవాలని మనం ముందే మాట్లాడుకున్నాం కాదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభం అయ్యేది ఈ విధంగానే కాబట్టి ఇదే వాడాలి’ అని తెలిపారు.దీనిపై మళ్లీ హృతిక్ స్పందించారు. ‘మీరు చెప్పేది బాగానే ఉంది తారక్. కానీ, హ్యాష్‌మాత్రం నాదే ఉపయోగించాలి. ఈ విషయాన్ని పెద్దది చేయొద్దు’ అని పోస్ట్ చేయగా.. ‘నేను చెప్పేది బాగుందని మీరే అంటున్నారు కాబట్టి. నేనే గెలిచినట్లు. హృతిక్ సర్’ అంటూ రాసుకొచ్చారు. మొత్తానికి వీరిద్దరు తమ సినిమా టైటిల్‌కి తగ్గట్టే సోషల్‌మీడియాలో వార్ చేసుకుంటున్నారని అభిమానులు అంటున్నారు.